సేవాలాల్ సేన మహిళా జిల్లా అధ్యక్షురాలిగా శారదాబాయి


శారదబాయికి నియమాక పత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్

కృష్ణకాలనీ, ఆగస్టు 11 : సేవాలాల్ సేనా మహిళా విభాగం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలిగా ధరావత్ శారదాబాయిని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్ నియమించారు. ఈ మేరకు ఈ నెల 9న హైదరాబాద్‌లో జరిగిన గిరిజన రాష్ట్ర మహాసభలో ఆమెకు నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శారదాబాయి మాట్లాడుతూ జిల్లాలో మహిళా లంబాడీలకు తాను చేసిన సేవలు గుర్తించి తనను పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్, జిల్లా అధ్యక్షుడు భూక్యా సురేశ్ నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి

కృష్ణకాలనీ, ఆగస్టు 11 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయులందరూ తమ తమ ఇండ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. హర్ ఘర్ తీరంగ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంజూరు నగర్‌లోని పార్టీ కార్యాలయం నుంచి గణేశ్ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టు రవి, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, అర్బన్ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, అర్బన్ ఉపాధ్యక్షులు కోరే సుధాకర్, ము నీందర్ రెడ్డి, నాయకులు మనోహర్‌రెడ్డి, కుమార్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులున్నారు.

సీసీ వేశారు.. సైడ్ బర్మ్ మరిచారు

వాజేడు : ఘణపురంలో సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం

వాజేడు, ఆగస్టు 11 : మండలంలోని మొరుమురు జీపీ పరిధి ఘణపురంలో సిమెంట్ రోడ్డు వేసి సైడ్ బర్మ్ వేయడం మరిచారు. దీంతో వాహనదారులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా సీసీరోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండగా అలాగే సీసీ వేయడంతో రాకపోకలకు అంతరాయమేర్పడుతున్నది. ఎవరైనా ఆదమరిచి అలాగే వస్తే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. సీసీ రోడ్డు ముందు రహదారి బురదమయంగా మారి నడవడానికి వీలులేకుండా తయారైంది. అధికారులు స్పందించి సైడ్ బర్మ్స్, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు మలహాల్‌రావు జయంతి

మహదేవపూర్(మల్హార్), ఆగస్టు 11 : మండలంలోని కొయ్యూర్ కేంద్రంలో సోమవారం స్వర్గీయ మాజీ ఎంపీపీ బెల్లంకొండ మలహాల్ రావు జయంతిని నిర్వహించనున్నట్లు మాజీ జడ్పీటీసీ గోనే పద్మా శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, భూపాలపల్లి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

పోచమ్మగుడి అధ్యక్షుడిగా అక్షిత్‌కుమార్

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఆకుల వారి ఘనపూర్‌లో పోచమ్మ గుడి అభివృద్ధి కమిటీ ని ఆదివారం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా సర్వ అక్షిత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పీ గోపాల్, ఉపాధ్యక్షుడుగా సాల్ల లక్ష్మణ్, గౌరవ అ ధ్యక్షులుగా ఎర్రమనేని రమణ, గుడ్ల దేవేందర్, గౌరవ సలహాదారులుగా సత్యనారాయణ, భద్రయ్య, సమ్మయ్య, కిరణ్ ఎన్నికయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

Wanted Sr.Pastor & Asst Pastor

★అమ్రహ్వరా సెంటెనరీ బాప్టిస్ట్ చర్చి, జనగాం మా చర్చి సంఘాన్ని ఆధ్యాత్మిక వృద్ధిలో, ఆరాధనలో మరియు సేవలో నడిపించడానికి మేము దయగల మరియు దూరదృష్టి గల రెవరెండ్ పాస్టర్ మరియు అసోసియేట్ పాస్టర్ కోరుతున్నాము. మరిన్ని వివరాల కోసం దయచేసి సెక్రటరీ మంగోలి సైలాస్ మరియు వైస్ ప్రెసిడెంట్ పగిడిపాటి నంద కిషోర్‌లను సంప్రదించండి:
సెల్: 8523811853/9573170003
NTW-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

రేగొండ ఎస్సైగా సందీప్‌కుమార్

రేగొండ, ఆగస్టు 11 : రేగొండ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎన్ సందీప్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన ఎన్ రవికుమార్ ఇటీవల బదిలీపై భూపాలపల్లి వీఆర్‌కు వెళ్లగా ఆయన స్థానంలో ఆసిఫాబాద్ జిల్లాలో పని చేస్తున్న సందీప్ కుమార్ వచ్చారు. శనివారం రాత్రి ఆయన విధుల్లో చేరగా, నూతన ఎస్సైకి సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు సమస్య వస్తే దళారులను నమ్మకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని సూచించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కాటారం, ఆగస్టు 11 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు భూక్యా నవీన్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనకు నిర్వహిస్తున్న పాదయాత్ర ఐదో రోజు కాటారం మండలం చేరుకుంది. ఆదివారం మండలంలోని గంగారం, విలాసాగర్, దామెరకుంట, జాదరావుపేట, ఒడిపిలవంచ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. మత్తు పదార్థాలు, సోషల్‌మీడియా వల్ల కలిగే అనర్థాలను వివరించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గడ్డం కవిత, బందు సుజాత, రజిత, సరిత, స్వాతి, జ్ఞానేశ్వరి, సుజాత పాల్గొన్నారు.

పైసలివ్వనిదే.. ఫైలు కదలదు

- రెవెన్యూ శాఖలో అవినీతి
- బంటు నుంచి రాజు వరకు వసూలే
- పట్టించుకోని ఉన్నతాధికారులు

తాడిచర్లలోని తహసీల్దార్ కార్యాలయం

మల్హార్, ఆగస్టు 11 : మండలంలోని రెవెన్యూ కార్యాలయం అవినీతికి కేరాఫ్‌గా మారింది. ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసుకొని కార్యాలయంలో బంటు నుంచి రాజు వరకు అందరూ పైసలు వసూలు చేస్తున్నట్లు మండల వ్యాప్తంగా బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైసలు ఇస్తేనే పనులు చేస్తున్నారని, లేకుంటే ఫైళ్లు కదలకుండా జ్యాపం చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. భూ సమస్యలు, కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్లు, ఇతర పనులపై నిత్యం కార్యాలయానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. అయితే, పైస్థాయి అధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. కాసులు ఇస్తేనే ఫైళ్లు కదులుతున్నాయి. ముఖ్యంగా భూ సమస్యలు, మిస్సింగ్, ముటేషన్ తదితర భూముల వివరాలను ఆన్‌లైన్ చేసుకునే రైతులను అధికారులు టార్గెట్ చేస్తున్నారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, ముటేషన్, సెక్షన్ తదితర భూ సమస్యలపై రైతులు మీసేవ ద్వారా ధరణిలో దరఖాస్తు చేసుకుంటారు. అలాగే, విద్యార్థులు, రైతులు వివిధ అవసరాల కోసం పలు సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకుంటారు. అయితే, అన్ని రకాల పత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఏదో ఒక సాకు చెప్పి రైతుల నుంచి సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

85 ఫైళ్లు పెండింగ్‌లో..

రైతులు మిస్సింగ్ సర్వే నంబర్, డిజిటల్ సైన్, విరాసత, సక్షషేన్, పెండింగ్ ముటేషన్, కోర్టు ఇంటిమేషన్ తదిత సమస్యలపై ధరణిలో దరఖాస్తు చేసుకోగా అందులో 85 ఫైళ్లు చాలాకాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయి. ముటేషన్ దరఖాస్తులు 13, మిసింగ్ సర్వే నంబర్, డిజిటల్, విరసాత్, డాట కరక్షన్, ఖాతా మెర్జింగ్ తదితర దరఖాస్తులు 65 పైగా తహసీల్దార్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. కొన్ని దరఖాస్తులకు అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ డబ్బులు ఇవ్వని కారణంగానే ఫైళ్లు కదలడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల చుట్టు కాళ్లరిగేలా తిరిగినా పట్టించుకోకుండా, డబ్బులు ఇచ్చిన వారి దరఖాస్తులు మాత్రమే జిల్లా అధికారుల లాగిన్‌కు పంపిస్తున్నారు. ఇటీవల సాక్షషేన్ కింద దరఖాస్తు చేసుకున్న రైతు వద్ద నుంచి రూ.12 వేలు డిమాండ్ చేసి, రూ.6 వేల నుంచి రూ.7వేల వరకు వసూలు చేసినట్లు సమాచారం. నెల రోజులుకు పైగా జెన్యూనిటీ సర్టిఫికెట్ జారీకి ఓ రైతు నుంచి రూ.6వేలు, వ్యవసాయ బోరుకు సంబంధించి సీ ఫామ్‌కు రూ.2500 ఓ అధికారి వసూలు చేసినట్లు తెలిసింది. అయితే, ఈ విషయం బయటికి పొక్కడంతో రైతుకు సదరు అధికారి ఫోన్ పే ద్వారా తిరిగి చెల్లించినట్లు గ్రామంలో ప్రచారం జరుగుతోంది. అలాగే కులం, ఆదాయం ఇతర సర్టిఫికెట్ల జారీకి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రూ.200 నుండి రూ.500 వరకు తీసుకుంటున్నట్లు తెలిసింది. భూముల మోకా సర్వేకు సైతం రూ.2వేల నుంచి రూ.6వేల వరకు వసూలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్న మరి కొన్ని ఫైళ్లను సెక్షన్ సిబ్బంది తమ దగ్గర పెట్టుకొని ముందుకు వెళ్లకుండా చేస్తున్నట్లు తోటి ఉద్యోగులే ఆరోపిస్తున్నారు. ఈ వసూళ్ల పర్వంపై ఎప్పటికప్పుడు ఇంటలిజెన్స్ అధికారులు సైతం ఆరా తీసినట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, పనులు సక్రమంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

వాజేడు : మాట్లాడుతున్న ప్రతాప్

వాజేడు/వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 11 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి ఆదివాసీ విద్యార్థి కుంజ దీపక్ మృతికి ప్రభుత్వంతో పాటు ఆశ్రమ పాఠశాల సిబ్బంది బాధ్యత వహించాలని జీఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్ డిమాండ్ చేశారు. వాజేడు మండలకేంద్రంలో ఆదివారం జరిగిన గోండ్వాన సంక్షేమ పరిషత్ సంఘం అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాల సెలవు దినంలో తల్లిదండ్రులు వస్తేనే విద్యార్థులను ఇంటికి పంపించాలి కానీ, కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇదంతా పట్టించుకోకుండా పిల్లల్ని ఇంటికి పంపిస్తున్నారని ఆరోపించారు. హాస్టల్‌లో విద్యార్థుల బాగోగులు గాలికి వదిలేస్తున్న వార్డెన్, సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి తక్షణ సాయం కింద రూ.10లక్షలు ప్రభుత్వం అందించాలని కోరారు. ఆదివాసీ నాయకులు సురేశ్, రాజబాబు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే, వెంకటాపురం(నూగూరు) మండలంలోని కుమ్మరిగూడెంలో సమావేశంలో జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సాయి మాట్లాడుతూ విద్యార్థి మృతికి పాఠశాల సిబ్బంది బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కనితి వెంకటకృష్ణ, ఆదినారాయణ, పర్షిక కృష్ణార్జున, కృష్ణ పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

మహదేవపూర్,ఆగస్టు 11 : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అంబట్‌పల్లి గ్రామ నూతన కమిటీని ఆదివారం మండలాధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పత్తి మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా గుజ్జుల శంకర్, ప్రధాన కార్యదర్శిగా డీ రాజు, సహాయ కార్యదర్శిగా రఫీ, కోశాధికారిగా ఏ శంకర్, కార్యవర్గ సభ్యులుగా మల్లేశ్, సాగర్, రాజు, దుర్గయ్య, రవి, శేఖర్, నాగరాజు, బుచ్చిరాజు, సత్యనారాయణ, ప్రవీణ్, వెంకటస్వామి ఎన్నికయ్యారు. సెక్రటరీ రామయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లికి మంత్రి పూజలు

గోవిందరావుపేట: పోచమ్మకు చీరసారెను సమర్పించేందుకు తీసుకెళ్తున్న మంత్రి సీతక్క

గోవిందరావుపేట, ఆగస్టు11 : గోవిందరావుపేట గ్రామంలోని పోచమ్మ గుడిలో ఆదివారం మంత్రి సీతక్క పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మొదటి ఆదివారం కావడంతో గ్రామంలోని పోచమ్మగుడిలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతక్క ముఖ్య అతిథిగా హాజరై పోచమ్మ తల్లికి చీరెసారె, నైవేద్యం సమర్పించారు. అలాగే, సోమలగడ్డ క్రాస్ వద్ద నూతనంగా నిర్మించిన పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌ను మంత్రి ప్రారంభించారు.

బాలుడికి ఎల్‌వోసీ అందజేత

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని నందమూరి నగర్‌కు చెందిన బాలుడు డాగల భానుప్రసాద్‌కు పుట్టుకతో వినికిడి లోపం ఉండడంతో చికిత్స నిమిత్తం మంత్రి సీతక్క రూ.3.5లక్షల ఎల్‌వోసీని ఆదివారం అందజేశారు. భాను ప్రసాద్‌కు గతంలో కాంక్లియర్ ఇన్‌ప్లాంట్ సర్జరీ చేసి రూ.5లక్షల విలువ చేసే వినికిడి యంత్రాన్ని అమర్చారు. కాగా, గోదావరి వరదలు వచ్చిన సమయంలో ప్రాసెసర్ పొగొట్టుకోవడంతో తిరిగి వినికిడి లోపం ఏర్పడింది. విషయాన్ని మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు రంజిత్ కుమార్ మంత్రి సీతక్క దృష్టికి తీసుకపోవడంతో చికిత్స నిమిత్తం రూ.3.5లక్షల ఎల్‌వోసీని అందజేశారు. అలాగే, మండల కేంద్రంలోని వైజంక్షన్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన తేజ చిల్డ్రన్స్ ప్రైవేట్ వైద్యశాలను మంత్రి సీతక్క ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, రఘు, గుడ్ల దేవేందర్, సులేమాన్, వావిలాల ఎల్లయ్య, నర్సింగరావు, ముక్కెర లాలయ్య, నామ చందు, అఫ్సర్, ఎర్రబెల్లి మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

జయంతి వేడుకలకు ఆహ్వానం

ములుగురూరల్ : సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని గౌడ సంఘం నాయకులు ఆదివారం మంత్రి సీతక్కకు ఆమె క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందించారు. గౌడ జేఏసీ ఐక్య వేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్ మాట్లాడుతూ ఈ నెల 18న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఉత్సవాలకు రావాలని మంత్రిని కోరారు. ఆయన వెంట గౌడ సంఘం నాయకులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, ముసినేపల్లి కుమార్‌గౌడ్, ఓడ రాజుగౌడ్ ఉన్నారు.

ములుగులో దొంగల హల్‌చల్

- మూసి ఉన్న దుకాణాలే టార్గెట్
- ఆచూకీ చెప్పాలని వీడియోలు విడుదల చేసిన పోలీసులు

పోలీసులు విడుదల చేసిన వీడియో క్లిపింగ్‌లోని దొంగలు

ములుగు, ఆగస్టు11(నమస్తేతెలంగాణ) : ములుగు జిల్లా కేంద్రంలో వరుస దొంగతనాలు ప్రజలను కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. జాతీయ రహదారి వెంట రాత్రి సమయాల్లో మూసి ఉన్న దుకాణాలతోపాటు తాళం వేసి ఊర్లకు వెళ్తున్న ప్రజల ఇండ్లు దొంగలకు టార్గెట్‌గా మారుతున్నాయి. అయితే, ఈ వరుస దొంగతనాలు చేస్తుంది ఒకే గ్రూప్ దొంగలా..? లేక వేర్వేరు గ్యాంగులా అనేది ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. జాతీయ రహదారి వెంట పోలీసులు అమర్చిన నిఘానేత్రాలు పనిచేయకపోవడంతో పాటు పలు కాలనీలో సీసీ కెమెరాలు లేకపోవడం దొంగలకు ప్లస్ పాయింట్‌గా మారుతోంది. తాజాగా ఆదివారం ములుగు పోలీసులు సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన దొంగతనం వీడియోతో పాటు దొంగలు సంచరిస్తున్న వీడియోలు ఇందుకు సాక్షంగా నిలుస్తున్నాయి. శనివారం సాయంత్రం సమయంలో ఓ ప్రైవేటు దవాఖాన ఎదురుగా ఉన్న పండ్ల దుకాణం వద్దకు మాస్క్ పెట్టుకొని బైక్‌పై వచ్చిన వ్యక్తి పండ్లు కొనుగోలు చేసేందుకు బేరం చేసిన అనంతరం పండ్ల దుకాణ యజమానురాలిని బురిడి కొట్టించి డబ్బుల సంచితో ఉడాయించాడు. దీంతో పాటు అర్ధరాత్రి తాళం వేసి ఉన్న దుకాణాల్లో దొంగతనం చేసేందుకు సంచరిస్తున్న ముగ్గురు దొంగల వీడియోను కూడా పోలీసులు విడుదల చేశారు. కొన్ని రోజులుగా జాతీయ రహదారి వెంట ఉన్న దుకాణాల్లో చోరీలు జరుగుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ పోలీసులు వీడియోలు విడుదల చేయడంతో పాటు సంబంధిత దొంగలను గుర్తించి తమకు సమాచారం అందించాలని కోరుతున్నారు. కాలనీల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో ఉదయం పూట దొంగలు ఇండ్లను ఎంచుకొని రాత్రి సమయాల్లో దొంగతనాన్ని ఈజీగా కానిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పోలీసులు ప్రజల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించి, వీలైనంత త్వరగా దొంగలను పట్టుకొని శిక్షించాలని కోరుతున్నారు.

దొంగల ఆచూకీ తెలపాలి

ములుగు రూరల్ : ములుగు జిల్లా కేంద్రంతో పాటు మల్లంపల్లిలోని రోడ్డు వెంట ఉన్న దుకాణాలలోకి గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు, హెల్మెట్‌లు ధరించి దొంగతనానికి వస్తున్నారని, అనుమానిత వ్యక్తుల వివరాలను ప్రజలు 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్సై వెంకటేశ్వర్ రావు సూచించారు. కాలనీల్లో కూడా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే 100 లేదా 8712670081(ఎస్సై), 8712670082(పోలీస్‌స్టేషన్)కు సమాచారం అందించాలని కోరారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

ములుగురూరల్, ఆగస్టు 11 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టీఎస్ దివాకర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణిలో అన్ని మండలాల అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని ఆదేశించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఏటూరునాగారం, ఆగస్టు 11 : హోటల్స్ నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పాటించాలని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో ఆదివారం హోటల్ యాజమానులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ ఆఫ్ స్టాండర్డ్ అథారిటీస్ ఆఫ్ ఇండియా సూచించిన నిబంధనలు పాటించి హోటల్స్ నడుపాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ వ్యాపార సముదాయాల ఎదుట తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కల్తీ నూనెలు, పప్పులు ఇతర ఆహార వస్తువులు వినియోగిస్తే యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్నేహితుడి కుటుంబానికి సాయం

కాటారం, ఆగస్టు 11 : కాటారానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ కటుకు శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా అతడితో కలిసి 1991లో పదో తరగతి చదువుకున్న మిత్రులంతా బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఆదివారం కాటారం చేరుకొని శ్రీనివాస్ చిత్రపటం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికి రూ.1.80లక్షల ఆర్థికసాయం అందజేశారు. స్నేహితుల ఔదార్యాన్ని గ్రామస్తులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మహదేవపూర్, ఆగస్టు 11 : మండలంలోని పెద్దంపేట, అంబట్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు పనుల కారణంగా సోమవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహరించాలని కోరారు.

ప్రగళ్లపల్లిలో బోనాల సందడి

వాజేడు/మంగపేట, ఆగస్టు 11 : శ్రావణమాసం తొలి ఆదివారం కావడంతో వాజేడు మండలంలోని ప్రగళ్లపల్లి గ్రామంలో బోనాల సందడి నెలకొంది. మహిళలు బోనాలను ఎత్తుకుని డప్పు వాయిద్యాల నడుమ గ్రామం నుంచి ఊరేగింపుగా బయలుదేరి శివారులోని ముత్యాలమ్మ చెట్టు వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. అలాగే, మంగపేట మండలంలోని కోమటిపల్లిలో కూడా బోనాల పండుగ జరుపుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకొని ముక్కుడు పోచమ్మ గుడి వద్దకు చేరుకొని అమ్మవారికి సమర్పించారు.

వాజేడు : ప్రగళ్లపల్లిలో బోనాలతో వెళ్తున్న మహిళలు

మంగపేట : బోనాలతో వస్తున్న మహిళలు

రామప్పలో సండే సందడి

ఆలయంలో విదేశీయులు

వెంకటాపూర్, ఆగస్టు 11 : మండలంలోని రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులతో సందడిగా మారింది. పలు రాష్ట్రాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలిరాగా, ఆల య అర్చకులు పూజలు చేసి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. కాగా, రామప్పను ఇంగ్లం డ్ దేశస్తులు బో, జూలీ సందర్శించారు. బ్యూటీఫుల్ టెంపుల్ రామప్ప అని, ఇండియాలోని చాలా ప్రదేశాలను మూడు వారాల నుంచి చూశామని, అందు లో తమకు అమితంగా రామప్ప నచ్చిందన్నారు.

పోచమ్మ గుడికి సేవ చేసుకునేలా సహకరించాలి

కృష్ణకాలనీ, ఆగస్టు 11 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గణేశ్ చౌక్‌లో ఉన్న ఊర పోచమ్మ గుడికి సేవ చేసుకునేలా తనకు సహకరించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను గుడి సేవకురాలు సాంబలక్ష్మి కోరారు. పోచమ్మ గుడికి సేవ చేస్తుండగా తమ కులానికి చెందిన కొంతమంది వ్యక్తులు అడ్డుపడుతున్నారని, వారి నుంచి తనకు విముక్తి కల్పించాలని కోరుతూ పోచమ్మ గుడి ఎదుట ఆదివారం కొంత మంది మహిళలతో కలిసి సాంబలక్ష్మి నిరసన తెలపారు. ఈ సందర్భంగా సాంబలక్ష్మి మాట్లాడుతూ 25 ఏళ్లుగా జిల్లా కేంద్రంలోని ఊర పోచమ్మ గుడికి సేవ చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని తెలిపారు. నెల రోజులుగా తమ కులానికి చెందిన కొంత మంది వ్యక్తులు అడ్డుపడుతూ తనను మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన బాధను అర్థం చేసుకొని అడ్డుపడుతున్న వారి నుంచి తనకు విముక్తి కల్పించాలని కోరారు.

మల్లూరు ఆలయంలో పూజలు

ఆలయంలో భక్తులు

మంగపేట ఆగస్టు 11 : మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సిం హస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. గర్భగుడిలో కొలువైన స్వామివారికి ఉదయాన్నే అర్చకులు తిలతైలాభిషేకం చేసి, పూల దండలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల్లో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి కోసం తండ్లాట

నీళ్ల కోసం క్యూలో మహిళలు

మహా ముత్తారం, ఆగస్టు 11 : ముత్తారం మండలంలోని స్తంభంపల్లి(పీకే) గ్రామ పంచాయతీ బోరు వారం క్రితం చెడిపోవడంతో నీటి కోసం స్థానికులు అవస్థలు పడుతున్నారు. వరుసగా నాలుగు రోజులపాటు నీరు రావడం